# ఎవరికెవరు ఈ లోకంలో -

## కొశి వీరరాఘవులు

అమెరికానుంచి నాలుగు రోజుల క్రిందటే వచ్చిన అరవింద్ యింట్లో స్నేహితులందరం కలిసాం. వాడు అమెరికా విశేషాలతో ఒక గంట సోదర కొట్టేసాడు.

"ఉట్టి కబుర్లేనా లేక నువ్వు అమెరికానుంచి తెచ్చిన వస్తు విశేషాలేవనా) చూపించడం ఉందా?" అడిగారు శాస్త్రి.

"అంత తొందరెందుకురా. చూపిస్తా పదండి" అని హాలుకి ప్రక్కగానున్న గదిలోకి దారి తీసాడు అరవింద్.

నేనూ, శాస్త్రి సుబ్బారావ్, రాజు వాడ్ని అనుసరించాం.

ఆ గదిలో ఓ ప్రక్కగా టి.వి.లా వున్న దాని దగ్గరకు వెళ్ళి నిలబడ్డాడు అరవింద్.




"ఇది నేను అమెరికానుంచి తెచ్చిన లేటెస్ట్ కంప్యూటర్. ఇది భూత భవిష్యత్ వర్తమానాలు వివరంగా చెప్పగలదు." అన్నాడు అరవింద్ ఏవో వైర్లూ, ప్లగ్గులు సరిచేస్తూ.

మేం ఆశ్చర్యంగా నోళ్లు వెళ్ళబెట్టాం.

"ఈ హెడ్ ఫోన్ తగిలించుకుని ఎవరైనా అడిగే ప్రశ్నలకి మౌఖికంగా సమాధానం చెప్ప

గలది" అన్నాడు వాడు.

మా అందరి కళ్ళలో చంద్రుడిమీద మట్టిని మొదటిసారిగా చూస్తున్నంత ఆశ్చర్య ఆనందాలు ప్రతిఫలిస్తున్నాయి. ఒకరి ముఖాలొకరు చూసుకున్నాం. అరవింద్ చెబుతోంది మమ్మల్ని ఆట పట్టించడానికా లేక నిజమేనా అన్న సందిగ్ధత నెమ్మదిగా మాలో చోటు చేసుకుంది.

"నువ్వు చెప్పేది నిజమేనా లేక జోక్ చేస్తున్నావా?" అడిగాడు సుబ్బారావు.

"సెంట్ పెర్సెంట్ నిజం చెబుతున్నా. కావాలంటే టెస్ట్ చెయ్యండి" అన్నాడు అరవింద్.

నిజానిజాలు తెలుసుకోవాలన్న తపనతో ముందు నువ్వంటే నువ్వని కొద్దిసేపు వాదులాడుకున్నాం మేం.

"ఎందుకు గొడవ. ముందు నేనే టెస్ట్ చేస్తా" అన్నాను.

"గుడ్" అని చేతిలోని హెడ్ ఫోన్ నా తలకి తగిలించాడు అరవింద్.

"అరవిందా. పరీక్ష సంగతి ఎలా వున్నా నా పని గోవిందా కాదుకదా?" భయంగా అడిగాను నేను.

"ఇడియెట్. అంత భయమేమిట్రా. ఏమీ కాదు" అని ఆ కంప్యూటర్‌కున్న కొన్ని బటన్స్ నొక్కాడు అరవింద్.

కంప్యూటర్‌కున్న రకరకాల రంగుల బల్బులు వెలిగి ఆరడం ప్రారంభించాయి.

"నువ్వు ఏం ప్రశ్నలు అడగదల్చుకున్నావో ఒక్కొక్కటీ స్పష్టంగా అడుగు" చెప్పాడు అరవింద్.

"నా పేరేమిటి?" ప్రారంభించాలన్న ఉద్దేశ్యంతో అడిగాను నేను.

"ఎరండ్లీపుల బద్రీనారాయణ" కీచు గొంతుతో స్పష్టంగా చెప్పింది కంప్యూటర్.

ఆ గదిలోవున్న మా మిత్రబృందం ఆ సమాధానంతో అదిరిపడ్డారు. అరవింద్ చెప్పింది నిజమేనన్న అనుమానం ప్రబలింది వాళ్ళలో.

"నేను పుట్టిన తేదీ ఏమిటి?" అడిగాను.

"పంథొమ్మిది వందల అరవై ఆరో సంవత్సరం డిసెంబరు నెల పధ్నాలుగో తేదీన ఉదయం ఆరుగంటల నలభై మూడు నిముషాల ఇరవై తొమ్మిది సెకన్లకు పుట్టావ్" అంది కంప్యూటర్.

"ఏరా కరక్టేనా?" అడిగాడు అరవింద్.

"డేట్ కరక్టే. టైం సంగతి నాకు తెలీదు మరి" చెప్పాను నేను.

రాజుకి ఆతృత పెరిగిపోయింది కాబోలు. "ఒరే. చిన్న ప్రశ్నలువేసి టైం వేస్ట్‌చెయ్యకు. నువ్వు లే. నేను కొన్ని ప్రశ్నలడుగుతాను" అని బలవంతంగా నా తలమీదున్న హెడ్ ఫోన్ తీసి తాను తగిలించుకున్నాడు.



## కారు

తండ్రి-(కోపంగా)పొద్దుటి నుంచి ఎక్కడున్నావ్ నువ్వు? అడిగాడు ఇంటికి సాయంత్రం వచ్చిన కూతురితో.

కూతురు మా కుమారి, లక్ష్మిలతో సరదాగా కార్లో తిరుగుతున్నాము.

తండ్రి- అలాగా! అయితే ఆ కుమారి, లక్ష్మిలతో చెప్పు ఈసారి కార్లో సిగరెట్టు ప్యాకెట్టులు మర్చిపోవద్దని

—జె.ఉమామహేశ్వరరావు

[పాలకొల్లు]

"చూడమ్మా కంప్యూటరూ. ఒక ఆడ పిల్లని బుట్టలో వేసుకోవాలంటే ఏంచెయ్యాలి?"

"సింపుల్. అమ్మాయి అందవికారంగావున్నా క్లియోపాత్రాలా అందంగా వున్నావని. ఆమె కుంటినడక నడిచినా-హంస నడకలావుందని. ఆమె నవ్వితే గదిలో లైటు ఆరిపోయినా-చీకట్లో నీ పలువరస నక్షత్రమాలలా మెరుస్తోందని-పొగడాలి. పొగడ్తకి పొంగిపోని వాళ్లు ఈ ప్రపంచంలో ఎవ్వరూ లేరు- ఒకరు తప్ప."

"పొగడ్తకి పొంగని ఆ ఒకరూ ఎవరమ్మా?"

"పిచ్చివాడా - ఇంకెవరు- నే-నే" అంది కంప్యూటర్ నవ్వుతూ.

"ఆ...." ఆశ్చర్యంగా నోరు తెరిచాడు రాజు.

"ఒరే రాజూ తీరిగ్గా ఆశ్చర్యపోదువుగాని. ఆ హెడ్ ఫోన్ ఇలాగియ్యి" అంటూ శాస్త్రి హెడ్‌ఫోన్ లాక్కుని తన తలకి తగిలించుకున్నాడు.

"డియర్ కంప్యూటర్...." శాస్త్రి గొంతు సవరించుకుని అడగబోతున్న సమయంలో కంప్యూటర్ వాడి మాటకి అడ్డం వచ్చింది.

"మిస్టర్ శాస్త్రీ. ఇప్పుడే చెప్పాను. నేను పొగడ్తలకి లొంగే రకంకాదని. అందుకని డియర్లు గియర్లు మాని సూటిగా అసలు విషయానికి రావడం తెలివైనవారు చేయాల్సిన పని" అంది కంప్యూటర్.

నిర్ఘాంతపోయాను నేను. ఎందుకంటే మా అందరిలోనూ తానే తెలివైనవాడ్నని శాస్త్రి మాకు పదే పదే హేమర్ చెయ్యడం కంప్యూటర్‌కి ఎలా తెలిసిందా అని.

కంప్యూటర్ మాటలకి పులమారినట్లయ్యింది శాస్త్రికి. మరుక్షణం సర్దుకుని, "ఈ కాలంలో మన పెట్టుబడి లేకుండా లక్షలు. కోట్లు సంపాదించే దివ్యమైన మార్గం ఏదన్నా వుందా?" అని అడిగాడు.

"రాజకీయం"

"అబ్బే నేను రాజకీయం ప్లే చెయ్యడం లేదు. నిజంగానే మార్గంగురించి అడుగుతున్నా"

"నేను నిజమే చెప్తున్నా. నువ్వు ఈ దేశం వదిలి వెళ్ళవు. ఈ దేశంలో సులభంగా డబ్బు సంపాదించాలంటే రాజకీయాల్లో తిరిగితే నీ కోరిక తేలిగ్గా నెరవేరుతుంది."

"రాజకీయాల్లో రాణించాలంటే కొన్ని సూత్రాలూ...."

"మొదట కావలసింది- లౌక్యం. అది నీకు వెన్నతో పెట్టిన విద్య. రెండు-మాటకారితనం. చెప్పింది చెయ్యకపోవడం - చేసేది చెప్పకపోవడం తర్వాత రావణాసురుని నీతిని వ్యతిరేక దిశలో ఆచరించడం"

"రావణుడు నువ్వు చెయ్యాలనుకున్న మంచిని ఈ క్షణంలో చేద్దామనుకున్న చెడ్డ పనిని వాయిదా వేయడం" నీతిగా వర్ణించాడు. రాజకీయాల్లో రాణించాలంటే చేద్దామనుకున్న మంచి పనిని వాయిదా వెయ్యడం చెయ్యాలి. అంతే." చెప్పింది కంప్యూటర్.

శాస్త్రి తీవ్రంగా ఆలోచనలో మునిగిపోయాడు. అంటే వాడు ఈ క్షణంనించే ముందు ముందు ఏం చెయ్యాలో ఆలోచిస్తున్నాడన్న మాట.

శాస్త్రి మౌనంగా వుండడం చూసిన సుబ్బారావు, శాస్త్రి తలమీద ఫోన్ లాక్కుని తన తలకి తగిలించుకున్నాడు. అయినా శాస్త్రి ఆలోచనా ప్రపంచంలో మునిగి, తేలడం జరగలేదు.

"కళ్ళు మూసుకుని వున్నా నిద్రించని వాడు ఎవరు?" అడిగాడు సుబ్బారావ్.

"లంచగొండి"

"ఆఫీసులో సులభంగా ప్రమోషను సంపాదించాలంటే ఏం చెయ్యాలి"

"మెరిట్ సంపాదించాలి. కాకా పట్టడమే మెరిట్ అంటే"

"మా సెక్షన్‌లోని పూర్ణిమని నేను...."

"ప్రేమించాలంటే ఆమె సీట్లో పని నువ్వుచేయకపోయినా పక్కవాడిచేత చేయించి నువ్వే చేసినట్లు పోజివ్వడం. వారానికి ఒక చీర కొనివ్వడం చెయ్యాలి"

"నా పొడవు ఎంత?"

"నూట అరవై ఆరు సెంటీమీటర్లు"

"నేను ముఖ్యమంత్రిని అవ్వాలంటే ..."

"ఇప్పుడు నువ్వు తీసుకునే రెండువేల మాట ఇరవై ఒక్క రూపాయల జీతానికి బదులు నెలకి ఒక్క రూపాయే తీసుకోవాలి"

"దెయ్యాలున్నాయా?"

"ప్రొద్దుట అద్దంలో నీ ముఖం నువ్వు చూసుకోలేదా?"

"స్త్రీ అందం ఎప్పుడు తెలుస్తుంది?"

మునిపంట పెదవి కరిచిపట్టి కన్నుకొట్టి నవ్వాడు."

"ఆంధ్రదేశంలో ప్రముఖ తెలుగు నవలా రచయితలు ఎవరు?"

"యండమూరి వీరేంద్రనాథ్, చందు సోంబాబు, మల్లాది వెంకటక్రిష్ణమూర్తి. వీళ్ల ముగ్గురే."

సుబ్బారావుకు ఆశ్చర్యం ఆనందం ఒకే సారి కలిగాయి. తను ఎలాంటి ప్రశ్నలు వేసినా చకచకా సమాధానాలిస్తున్న కంప్యూటర్ని తప్పుదారి పట్టించాలన్న చిలిపి వూహ అతడి మనసులో పటుడింతై అన్నట్లు పెరిగి పెద్దదవడం మొదలైంది.

ప్రశ్నలడగడం ఒక్క క్షణం ఆపాడు.

"ఏరా. అయిపోయిందా నీ పరీక్ష" అడిగాడు అరవింద్.

చివరి ప్రశ్నతో ఈ కంప్యూటర్ని కన్ఫ్యూజ్ చేస్తా చూడు" అన్నాడు సుబ్బారావ్ హెడ్‌ఫోన్ తొలగించి తిరిగి తలమీద పెట్టుకుంటూ.

ఏం ప్రశ్న వేస్తాడా. దానికి కంప్యూటర్ ఏం సమాధానం చెప్తుందా అన్న ఉత్సుకత ఉప్పెన కెరటంలా విజృంభించింది మాలో.



## ఆడ గాలి

"ఏరా, రామయ్యా! ఈ రోజు మన దున్నపోతుల బండి హుషారుగా పరుగుతీస్తుందేం?" ప్రశ్నించాడు ఓ భూకామందు.

"చిత్తం! మన బండిముందు రెండు గేదెలు పరుగుతీస్తున్నాయిలెండి!" వినయంగా బదులు చెప్పాడు రామయ్య.

—బచ్చు వీర్రాజు

"ఇప్పుడు - ఈ క్షణంలో మా తండ్రి ఎక్కడ ఏం చేస్తున్నాడు?" నాలుగు సంవత్సరాల క్రితం చనిపోయిన తండ్రిగురించి అడిగాడు సుబ్బారావు.

కంప్యూటర్ వెంటనే సమాధానం చెప్పలేదు.

విజయగర్వం సుబ్బారావు కళ్లలో తళుక్కున మెరిసింది.

ఒక క్షణం- రెండు క్షణాలు గడిచాయి.

"నీ తండ్రి యిప్పుడు విజయవాడ అప్సరా థియేటర్లో రత్నమాల అనే పక్కింటి విధవని లైన్లో వేసుకుని పక్క సీట్లో కూర్చోబెట్టుకుని సినిమా చూస్తున్నాడు" అంది కంప్యూటర్.

మాయల ఫకీరు ఫక్కీలో వికటంగా నవ్వాడు సుబ్బారావ్.

అందరం శృతి కలిపాం. మాకుకూడా సుబ్బారావు తండ్రి మరణించినట్లు తెలుసు. మరి కంప్యూటర్ తప్పు చెప్పినట్టేకదా.

"స్టాప్ లాఫింగ్, స్టాపిట్" అంది కంప్యూటర్.

"నవ్వక. మా తండ్రి పోయి చాలా కాలమయ్యింది. మరి నువ్వు నా తండ్రి ఎవరో అమ్మాయితో సినిమా చూస్తున్నాడని చెప్తుంటే నవ్వురాక ఏమొస్తుంది" అన్నాడు సుబ్బారావ్.

"పిచ్చివాడా" అని పకపకా నవ్వింది కంప్యూటర్. దాని నవ్వుకి గోడకి తగిలించిన ఫోటో ఒకటి జారి నేలమీదపడి భళ్లున బ్రద్దలైంది.

ఉలిక్కి పడ్డాం అందరం.

"నీ తండ్రి మరణించి సరిగ్గా నాలుగు సంవత్సరాల మూడు నెలల తొమ్మిది రోజుల ఎనిమిది గంటల ఇరవై నిముషాలయ్యింది.

కానీ అతడు లోకం దృష్టిలో నీ తండ్రి. కానీ నీ జన్మకి కారకుడైన అసలు తండ్రి విజయవాడ అప్సరా థియేటర్లో సినిమా చూస్తున్నది మాత్రం అక్షరాలా నిజమైన నిజం." గంభీరంగా పలికింది కంప్యూటర్.

అంతే-

సుబ్బారావ్ నడినెత్తిన పిడుగుపడ్డట్లు కుర్చీలో స్పృహతప్పి పడిపోయాడు.

అందరం చేష్టలు దక్కి శిలా ప్రతిమల్లా బిగుసుకుపోయాం.


"వాచే కంప్యూటర్!!"

# రవిశాస్త్రి ప్రేమ లోకంలో నవయువ్వన తారలు!

నిన్నమొన్నటి వరకూ యువతార అమృతాసింగ్ రవి ఇద్దరూ చెట్టాపట్టా లేసుకు తిరిగారు. అయితే రవి ఇంట్లో అమృతాని తమ కోడలిగా స్వాగతం చెప్పేందుకు పూర్తిగా నిరాకరించడంతో రవిగారు అమృతాకి గుడ్‌బై చెప్పేశాడు. అయితే అమృతాసింగ్ ఇప్పుడేమి చేస్తున్నది ఎలా ఉన్నది అన్న విషయం ఇక్కడ అప్రస్తుతం!

చాంపియన్‌లకే ఛాంపియన్ అయిన రవి బొంబాయిలో సంజయ్‌దత్ తరువాతి స్థానం తేలింగ్ డిబోనర్‌గానే కాకుండా రవి ప్రస్తుతం ప్లేబాయ్‌గాను మంచికీర్తి తెక్కాడు. హృదయ చోరుడయిన రవి అమ్మాయిల ప్రేమ లోకాల్లో శాశ్వతమైన స్థానాన్ని సంపా

ఉంచుకున్నట్లుగా తెలియవచ్చింది. గ్లామర్ గరల్స్ గాబ్రియేలా సబాటినీ, లిడియా డివిగా, బ్రూక్‌షీల్డ్స్, విట్నీ హూస్టన్ మరియు ఉర్సులా ఆండ్రెస్ లతో రవికి ప్రేమ సంబంధాలు ఉన్నట్లుగా విశ్వసనీయంగా వార్తలు అందాయి.



విదేశీ అమ్మాయిలు అందలోనూ ప్రపంచ వ్యాప్తంగా కీర్తి కెక్కిన క్రీడాకారిణులు, సినిమా తారల ప్రేమ

మైకంలో పడిన రవి ప్రస్తుత పరిస్థితి ఎట్లా ఉందంటే గత కొన్ని నెలలుగా ఒకప్పటి సూపర్‌స్టార్ రాజేష్‌ఖన్నా తొలి ప్రేయసి అంజూమహేంద్రుతో సరసల్లాపాలు తగ్గిస్తున్నట్లుగా తెలిసింది.

ఆ మధ్య షార్జాలో జరిగిన క్రికెట్ మ్యాచ్‌లో అంజూమహేంద్రు రవి ఇద్దరూ చెట్టాపట్టా లేసుకుని తిరిగిన ప్రేమికులు ఎందుకు విడిపోయినట్లు?

ఇది ఇలా ఉండగా వీడియో చిత్రాల రాణిగా కీర్తి కెక్కుతున్న అంజూమహేంద్రు ఈమధ్య మాటంగ్సకి కూడా సకాలంలో వెళ్ళకుండా విద్యాతలను శ్రమపెడుతున్నట్లుగా తెలిసింది.

— మానేపల్లికళ్యాణీసంపత్